# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక


రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 99 | పేజీలు: 4 | వెల: 4/- | శనివారం 02, నవంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టివేత



**హైదరాబాద్,నవంబర్1(నమస్తే ఉదయం):** రాజీవగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో (శంషాబాద్ ఎయిర్‌పోర్టు) భారీగా డ్రగ్స్ పట్టుబడింది. దాదాపు 13 కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్‌ను డీఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. బ్యాంకాక్ నుంచి తీసుకు వస్తున్న హైడ్రోపోనిక్ గంజాయి ఎయిర్‌పోర్టు అధికారులకు చిక్కింది. బ్యాంకాక్ నుంచి వస్తున్న ఓ ప్రయాణికుడికి చెందిన లగేజ్‌ను తనిఖీ చేశారు. ఈ క్రమంలోనే భారీగా డ్రగ్స్ బయటపడింది. తినే పదార్థం కేలోక్స్‌లో హైడ్రోపోనిక్ గంజాయిని తరలించేందుకు యత్నించాడు ఆ వ్యక్తి. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకున్న ఎయిర్‌పోర్టు అధికారులు కెలోక్స్ ప్యాకెట్లు హైడ్రోపోనిక్ గంజాయి తీసుకువస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు. దాదాపు 13 ప్యాకెట్లలో హైడ్రోపోనిక్ గంజాయి రవాణా చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

## ఒక్క అంగుళం భూమిని వదులుకోం..



- సైనిక దళాన్ని బలోపేతం చేస్తున్నాం
- అత్యాధునిక సైనిక జబితాలో చేర్చుతున్నా : ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, నవంబర్ 1 (నమస్తే ఉదయం):** భారత్–చైనా సరిహద్దులో బలగాల ఉపసంహరణ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతమున్న కేంద్ర ప్రభుత్వం దేశానికి సంబంధించిన ఒక్క అంగుళం భూమి విషయంలో కూడా రాజీపడ బోమని ఆయన వ్యాఖ్యానించారు. “21వ శతాబ్దపు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మనం మన సైన్యాలను, మన భద్రతా

మిగతా.. 2లో

## 40శాతం డైట్ కాస్మోటిక్ ఛార్జీల పెంపు



- గురుకుల విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు
- గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదు
- మీడియా సమావేశంలో మంత్రి సీతక్క వెల్లడి

**హైదరాబాద్,నవంబర్1(నమస్తే ఉదయం):** తెలంగాణలో గురుకులాలకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెరిగాయి. 40శాతం మేర పెంచినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ 40శాతం పెంచారని గుర్తుచేశారు. శుక్రవారం

మిగతా.. 2లో



సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్, శ్రీశ్రీశ్రీ కురుమూర్తి వెంకటేశ్వర స్వామి వేద పండితులు

## శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డినీ ఆహ్వానించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, నవంబర్ 1(నమస్తే ఉదయం):** దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్, ఈవో, అర్చకుల బృందం, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి. శ్రీహరి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో కలసి శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ... ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి తప్పకుండా విచ్చేస్తానని తెలిపారు.

## విలువల కొలువుగా బాపూఘాట్



- మహాత్ముని సిద్ధాంతాలు, నైతికతపై బోధన..
- ప్రపంచంలో ఎత్తయిన గాంధీ విగ్రహం ఏర్పాటు
- మూసీ, ఈసీ సంగమంలో సరోవరం నిర్మాణం
- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన
- విస్తృతంగా చర్చలు

**హైదరాబాద్, నవంబరు 1 (నమస్తే ఉదయం):** మూసీ తీరంలోని బాపూఘాట్‌ను అద్భుతంగా తీర్చి దిద్ది ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తును చేస్తోంది. ఇందుకు సంబంధించిన నమూనాలపై అధికారులు చర్చలను ప్రారంభించారు. బాపూఘాట్‌లో ప్రపంచంలోనే ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో అక్కడ కల్పించాల్సిన ఇతర ఆకర్షణలపైనా సమాలోచనలు జరుగుతున్నాయి. ఈసీ, మూసీ నదుల సంగం ప్రాంతంలో బాపూఘాట్ ఉండడంతో అక్కడ బ్రిడ్జి కమ్ బ్యారేజీ నిర్మించాలని నిర్ణయించారు.

దానికి గాంధీ సరోవర్ అన్న పేరు పెట్టనున్నారు. గాంధీభావజాల కేంద్రం(గాంధీ ఐడియాలజీ సెంటర్)ను ఏర్పాటు చేసి అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. గాంధీ బోధనలు, ఆయన ఆచరణ, ఆశయాలను ప్రతిబింబించేలా ఐడియాలజీ సెంటర్‌తో పాటు, కమ్యూనికేషన్ స్కిల్స్, నైతిక విలువల కోర్సులు నిర్వహించే ఎడ్యుకేషన్ హబ్‌గా గాంధీ ఆశ్రమం కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. బాపూఘాట్‌లో ఏర్పాటు చేసే మహాత్మాగాంధీ విగ్రహం ఎలా ఉండాలనేదానిపై ఆయా రంగాల నిపుణుల నుంచి అధికారులు సూచనలను స్వీకరించనున్నారు. దేశ విదేశాల్లో ఉన్న గాంధీ విగ్రహాలు, ఆశ్రమాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తున్నారు. 2013లో పాట్నాలోని గాంధీ మైదాన్‌లో ఉన్న విగ్రహమే ప్రస్తుతం దేశంలో అత్యంత ఎత్తయినది.

కాంస్యంతో తయారు చేసిన దీని ఎత్తు 72 అడుగులు. ఇద్దరు చిన్నారులతో గాంధీ అప్యాయంగా ఉన్నట్లుగా ఈ విగ్రహం ఉంటుంది. అమెరికాలోని టెక్సాసలో ఉన్న ఇర్వింగ్ మహాత్మా గాంధీ మెమోరియల్ ప్లాజా వద్ద దండియాత్రకు నడుస్తున్న భంగిమలో 8 అడుగుల కాంస్య విగ్రహముంది. 2018లో గుజరాత్‌లోని నర్మదా నదీ తీరం వద్ద ఐక్యతా చిహ్నంగా 182 మీటర్ల ఎత్తులో సర్దార్ వల్లభబాయ్ పటేల్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే విగ్రహం అంతకంటే ఎత్తు ఉండాలా? పాట్నాలో ఉన్న విగ్రహానికి మించిన ఎత్తులో దీనిని నిర్మాంచాలా? ఏ భంగిమలో ఉన్నట్టు తయారు చేయించాలి? అన్నదానిపై విస్తృత స్థాయిలో చర్చలు జరపాలని భావిస్తోంది. అసెంబ్లీ ఎదుట ఉన్న మహాత్మగాంధీ కాంస్య విగ్రహమే ఇప్పటి వరకు తెలంగాణలో పెద్దది. ధ్యాన ముద్రలో ఉన్న ఈ గాంధీ విగ్రహం ఎత్తు 22 అడుగులు ఉంది. నా జీవితమే నా సందేశం (మై లైఫ్ ఈజ్ మై మెసేజ్) అన్న స్ఫూర్తితో దీన్ని తయారు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 1999లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో బాపూఘాట్‌లో ఏర్పాటు చేయబోయే గాంధీ విగ్రహంపై ఆసక్తి నెలకొంది.

## పక్కాగా కులగణన



- తప్పడు సమాచారం ఇస్తే చర్యలు
- కులం పేరు తప్పగా నమోదు చేస్తే క్రిమినల్ కేసులు
- కులగణను సాఫీగా సాగేలా అందరూ సహకరించాలి
- కెసిఆర్ హయాం నాటి సకలజనుల సర్వే ఏమయ్యిందో
- బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ వెల్లడి

**కరీంగర్, నవంబర్1(నమస్తే ఉదయం):** రాష్ట్రంలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ స్పష్టం చేశారు. ఈ కులగణన సందర్భంగా తప్పుడు సమాచారం ఇచ్చినా.. తప్పుడు సమాచారం నమోదు చేసినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కులగణన సర్వే సందర్భంగా కులం పేరు తప్పుగా నమోదు చేయించుకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. కులగణన బృహత్తర కార్యక్రమమని, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కరీంగర్‌లో నిర్వహించిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో నిరంజన్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలో నాటి కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడ ఉందో తెలియదని వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు ఏమయ్యాయో

మిగతా.. 2లో



## త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ఔట్

- తెలంగాణకు కొత్త సిఎం రాబోతున్నాడు
- బిజెఎల్పీ నేత ఎలేటి సంచలన వ్యాఖ్య

**హైదరాబాద్,నవంబర్1(నమస్తే ఉదయం):** త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి ఊడిపోవడం ఖాయం అని బీజేఎల్పీ నాయకుడు యేలేటి మహేశ్వర్ రెడ్డి జోస్యం చెప్పారు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలలో ఎవరో ఒకరు ముఖ్యమంత్రి అవుతారని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ పార్టీ నేతలపై యేలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డికి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. 2025 జూన్ నుంచి డిసెంబర్‌లోగా తెలంగాణకు

మిగతా.. 2లో

## మీ ఇద్దరూ చేయాల్సింది పాదయాత్ర కాదు.... మోకాళ్ల యాత్ర

- 6 గ్యారంటీలపై రేవంత్ రెడ్డి పాదయాత్ర చేసే దమ్ముందా?
- గత 10 ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ చేసిన తప్పులను ఒప్పుకునే దమ్ముందా?
- మోదీపై కాంగ్రెస్ యుద్ధం దేనికోసం?
- పేదల అభ్యున్నతికి రాత్రింబవళ్లు కష్టపడుతున్నందుకా?
- కాంగ్రెస్ వన్నీ ఉత్తర కుమార ప్రగల్భాలే
- దీపావళి దాటినా రాజకీయ బాంబులు పేల్చలేదేం?
- కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే
- హిందువులపై ట్రంప్‌కు ఉన్న శ్రద్ధ కాంగ్రెస్‌కు లేదా?
- హిందువులపై దాడులు జరుగుతుంటే నోరెందుకు మెదపరు?
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, నవంబరు 1 (నమస్తే ఉదయం):** “మూసీ పునరుజ్జీవంపైన సీఎం పాదయాత్ర చేస్తానంటున్నడు. ఇప్పుడేమో ట్విట్టర్ టిల్లు కూడా రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తాడట. ఈ రెండు



పార్టీలు ఒక్కటే కదా? 6 గ్యారంటీల పేరుతో ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చాక మోసం చేసిన రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ దైతే, గత 10 ఏళ్ల పాలనలో ప్రజలను అడుగడుగునా మోసం చేసిన ట్విట్టర్ టిల్లు ఆధ్వర్యంలోని బీఆర్ఎస్‌ది. మీ ఇద్దరూ చేయాల్సింది పాదయాత్ర కాదు. మోకాళ్ల యాత్ర.” అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని చెప్పిన బండి సంజయ్

మిగతా.. 2లో



## శాంతి భద్రతలను పరిరక్షణకు తోడ్పాటు ఇవ్వాలి

### పీస్ కమిటీ సభ్యులకు నగర పోలీసుల సూచన

**హైదరాబాద్, నవంబరు 1 (నమస్తే ఉదయం):** శాంతి భద్రతలను పరిరక్షించడానికి, స్థానిక పోలీసులకు సహకరించాలని పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ కోరారు. హైదరాబాద్ ఖ్యాతిని కాపాడేందుకు పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యుల అవిశ్రాంత కృషిని కొనసాగించాలని కోరారు. పీస్ వెల్ఫేర్ కమిటీలో యువతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ నగరంలో శాంతిని నెలకొల్పటంలో పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కీలక రోల్ పోషిస్తున్నారని ఆనంద్ వ్యాఖ్యానించారు. శుక్రవారం బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నగరంలోని అన్ని జోన్‌ల నుంచి వచ్చిన సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీవీ ఆనంద్ చర్చించారు.

మిగతా.. 2లో

## భవిష్యత్తులో పాదయాత్ర

- కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపం
- కాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ ఢిల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా
- ప్రజల పక్షాన కొట్లాడడమే ప్రస్తుత బాధ్యత
- బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం
- పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయి పాదయాత్రను నిర్వహిస్తా
- టీడీపీ, వైసీపీ నేతలతో వ్యక్తిగత సంబంధాలున్నాయి
- కెసిఆర్ అరోగ్యంతో ఉన్నారు.. పార్టీకీ మార్గదర్శనం చేస్తున్నారు
- పార్టీ నేతలపై వేధింపులు, అక్రమ కేసులు పెడుతున్న పోలీసులపై కఠిన చర్యలు
- రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి
- మా సోషల్ మీడియా వారియర్లు అద్భుతంగా పనిచేస్తున్నారు
- సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రజలతో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంభాషణ

**హైదరాబాద్, నవంబరు 1 (నమస్తే ఉదయం):** పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రను నిర్వహిస్తానని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీపావళిరోజు నెటిజన్లతో జరిగిన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కేటీఆర్ సంభాషణలో ఈ మేరకు తెలిపారు. పలువురు ప్రత్యేకంగా ఈ అంశంలో కేటీఆర్ అభిప్రాయాన్ని కోరారు. దేశంలోని అనేక పార్టీల నేతలు, ప్రభుత్వాల వైఫల్యాలను ఎండ గట్టడంతో పాటు, పార్టీలను బలోపేతం చేసేందుకు పార్టీ అధ్యక్షులు పాదయాత్రలు చేస్తున్నారు, మీరు ఎప్పుడు చేస్తారని అడిగారు. దీనికి స్పందించిన కెటిఅర్ ఖచ్చితంగా తన పాదయాత్ర ఉంటుందని వెల్లడించారు. దాదాపు గంటన్నపాటు సాగిన ఈ సంభాషణలో కెటిఅర్..అనేక అంశాలపై తన అభిప్రాయాలను ప్రజలతో పంచుకున్నారు.

తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పాలన ఒక శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ఉద్దేశాలు ఏమాత్రం లేవు అందుకే అబద్ధాల మీద, అసత్యాల మీద సమయం గడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. గత పది నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక్క మంచి కూడా గుర్తుకు రావడం లేదన్నారు. అబద్ధపు హామీల మీద ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నుంచి, ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించ లేమన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులను ప్రారంభించింది అన్నారు. అయితే వీటికి భయపడేది లేదని కేటీఆర్ అన్నారు. సన్నవడ్లకు కూడా బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ హామీ బోగస్‌గా

మిగతా.. 2లో

# మీ ఇద్దరూ చేయాల్సింది పాదయాత్ర కాదు.. మోకాళ్ల యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

'ఇద్దరూ కలిసి అటు నుండి ఒకరు ఇటు నుండి ఇంకొకరు పాదయాత్ర చేసుకోండి. ఆ తరువాత మీరిద్దరూ కలిసి బహిరంగ సభ పెట్టుకుని రాహుల్ గాంధీ, కేసీఆర్ లను పిలుచుకోండి.' అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి చేతనైతే 6 గ్యారంటీలపై పాదయాత్ర చేయాలని సవాల్ విసిరారు. ఈరోజు మానకొండూరు నియోజకవర్గంలోని ఇల్లంతకుంట, బెజ్జంకి మండలాల్లో పర్యటించిన బండి సంజయ్ కుమార్ స్థానిక బీజేపీ నేతలను కలుసు కున్నారు. కార్యకర్తలతో ముచ్చటించారు. అనంతరం బెజ్జంకి మండల కేంద్రం పార్టీ మండలాధ్యక్షుడు రవి నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డితోపాటు స్థానిక నేతలతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే.....

ఎన్నికలకు ముందే రాజకీయాలు. ఆ తరువాత అభివృద్ధి. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నా. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో అందరితో కలిసి పని చేసేందుకు యత్నిస్తున్నా. గత ప్రభుత్వం ఎంత మూర్ఖంగా ఆలో చించిందో తెలిసింది. అభివృద్ధి విషయంలో మేం సహకరిస్తామని చెప్పినా చేయలేదు.

రేవంత్ రెడ్డి, కేటీఆర్ పాదయాత్రపై మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ రెండు పార్టీలు ఒక్కటే కదా? ఇద్దరూ కలిసి అటు నుండి ఒకరు, ఇటు నుండి ఇంకొకరు పాదయాత్ర చేసు కోండి. కలిసే బహిరంగ సభ పెట్టుకుని కేసీఆర్ ను, సోనియా గాంధీని పిలుచుకోండి. గత 10 ఏళ్లలో ప్రజలను ఏ విధంగా మోసం చేశామో, అవినీతి పాల్పడ్డామో బీఆర్ఎస్ నేతలు చెప్పుకోండి. 6 గ్యారంటీలపై ప్రజలను చేసి గద్దెనెక్కినంక వాటిని అమలు చేయకుండా మోసం చేస్తున్న విషయాన్ని కాంగ్రెస్ నేతలు చెప్పుకోండి. సిగ్గుందిలే. మీరు చేయాల్సింది పాదయాత్ర కాదు.. రెండు పార్టీల నేతలు మోకాళ్ల యాత్ర చేయాలి.

బీఆర్ఎస్ హయాంలో నేను పాదయాత్ర చేస్తే మాపై దాడి చేయించింది బీఆర్ఎస్ గూండాలు కదా? ప్రజలు తిరగబడితే ఆనాడు తోక ముడిచారు. అట్లాంటి మీరు ఏ ముఖం పెట్టుకుని పాదయాత్ర చేస్తారు? అసలు దేనికోసం పాదయాత్ర చేస్తున్నరు? రైతుల సమస్యలపై ఏనాడూ స్పందించలే. నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజా సమస్యలపై ఏనాడూ నోరే విప్పలేదు? ప్రధాన ప్రతిపక్షనేతగా ఉన్న కేసీఆర్ గత 6 నెలలుగా ఫాంహౌజ్ కే పరిమితమైండు. కుటుంబానికి ఆపదొస్తే తప్ప నోరు విప్పడు. మరి ఏ ముఖం పెట్టుకుని పాదయాత్ర చేస్తారు?

మూసీపై పాదయాత్ర చేస్తానంటున్న రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలను అమలు చేశామని చెప్పుకుంటూ పాదయాత్ర చేసే దమ్ముందా? నిజంగా అట్లా చేస్తే ప్రజలే తిరగబడతరు. రైతు భరోసా ఇవ్వకుండా గోస పెడుతున్నరు. మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలనెలా రూ.2500లు ఇస్తానని మోసం చేసిండు. 6 గ్యారంటీల పేరుతో ఓట్లేయించుకుని నిలువునా మోసం చేసిండు. 2 లక్షల ఉద్యోగాలిస్తానని మోసం చేశారు.

ఉద్యోగులకు 5 డీఏలు పెండింగ్ లో ఉన్నా ఇవ్వకుండా మోసం చేసిండు. ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకుండా కాలేజీలు మూసివేసే పరిస్థితి ఉన్నా పట్టించుకోవడం లేదు. ఆచరణ సాధ్యంకాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... గద్దెనెక్కినంక చేతులెత్తేసి సిగ్గు లేకుండా పాదయాత్ర చేస్తానంటారా?

అసలు కాంగ్రెస్ వన్నీ ఉత్తి మాటలే. ఉత్తర కుమార ప్రగల్భాలే. వాళ్ల చేతలకు మాటలకు పొంతనే లేదు. దీపావళికి ముందే రాజకీయ బాంబులు పేలుతాయన్నరు. పండుగనాడు అందరి ఇండ్లలో పటాకులు పేలినయ్ కానీ... కాంగ్రెసోళ్ల రాజకీయ బాంబు మాత్రం పేలలే. తుస్సుమంది. ఎందుకంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలూ ఒక్కటే. కలిసి డ్రామాలాడుతున్నయ్. కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలు, ఆరాచకాలపై పైకి విచారణ చేసి బొక్కలో వేస్తామని ప్రకటనలిస్తరు.

కాళేశ్వరం, ధరణి, గొర్రెల స్కాం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ విచారణలో కేసీఆర్ కుటుంబం దోషులని మాట్లాడతరు. దీపావళికి ముందే రాజకీయ బాంబులు పేలుతాయంటరు. బీఆర్ఎస్ పెద్దలు అరెస్ట్ కాబోతున్నరని ప్రభుత్వంలో ఉన్నోళ్లే బహిరంగంగానే మాట్లాడతరు. కానీ అరెస్టులు కాదు కదా.. కనీసం నోటీసులు కూడా ఇవ్వలేకపోయారు.

6 గ్యారంటీలను అమలు చేయకుండా, అవినీతికి పాల్పడ్డ కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయకుండా మూసీ పునరుజ్జీవం పేరుతో కాంగ్రెస్ నేతలు డ్రామాలాడుతున్నరు. రూ.లక్షన్నర కోట్లు దోచుకునే కుట్రకు తెరదీస్తున్నరు. వీటిపై మేం నిలదీస్తుంటే... మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించి రాహుల్ గాంధీని ప్రధాని చేసేందుకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ నుండే యుద్దం ప్రారంభించిందని అనడం సిగ్గు చేటు.

రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం కల్ల. ప్రధాని కాలేడనే విషయం రాహుల్‌కు కూడా తెలుసు. ప్రజలకు ఇంకా బాగా తెలుసు. యుద్దం సంగతి తరువాత... యుద్ద ప్రాతిపదికన ప్రజల కిచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి మీ దమ్ము చూపండి.

# పక్కాగా కులగణన

(మొదటి పేజీ తరువాయి)

ఆ దేవుడికే తెలుసునన్నారు. కానీ తాము అలాంటి తప్పు ముమ్మాటికి చేయమని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ స్పష్టం చేశారు. 'జనాభాలో బీసీలు 52 శాతం ఉన్నామని ఇప్పటిదాకా చెప్పుకొంటున్నాం. అది నిరూపించుకునేందుకు ఈ సర్వే కీలకం. ఈ గణన ద్వారా బీసీలతో పాటు అన్ని కులాల జనాభా లెక్కలు, వారి ఆర్థిక స్థితిగతులు తెలుస్తాయి. ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా మా దృష్టికి వచ్చిన విషయాలను ప్రభుత్వానికి నివేదిస్తాం. కులగణన జరుగుతున్న సమయంలో కుల సంఘాలు కీలక పాత్ర పోషించాలి. సర్వే సక్రమంగా జరిగేలా చూడాలి. 80వేల నుంచి 90వేల మంది ఎన్యుమరేటర్లు జనగణనలో పాల్గొంటారు. ఎవరూ దీన్ని రాజకీయం చేయొద్దు. అపోహలు, ఆటంకాలు సృష్టించడం మంచిది కాదని నిరంజన్ అన్నారు. న్యాయస్థానం పట్ల గౌరవం ఉంది. కోర్టు సూచించినట్లే ముందుకు వెళ్తాం. న్యాయనిపుణల సలహా మేరకు ఈనెల 13 వరకు ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగిస్తాం. ప్రజాభిప్రాయ సేకరణలో చాలా రకాల విజ్ఞప్తులు వస్తున్నాయి. కొన్ని కులాల పేర్లు ఎప్పుడూ విననివి కూడా మా దృష్టికి వస్తున్నాయి. రిజర్వేషన్ల ప్రక్రియ సజావుగా సాగేలా అందరు సహకరించాలి. అనాథలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్లు కూడా ఉన్నాయని నిరంజన్ తెలిపారు. కులగణన ద్వారా అన్ని కులాల సామాజిక ఆర్థిక పరిస్థితిని తెలుసుకుంటామన్నారు. కులగణన ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ జరిగేది కాదని ఆయన పేర్కొన్నారు. బీసీ కమిషన్ ముందు స్పష్టమైన వివరాలు ఇవ్వాలని ప్రజలుకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. అయితే సరైన నివేదిక ఇవ్వకపోతే ఆ కులమే తీవ్రంగా నష్ట పోతుందని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. అలాగే కులగణన నేపథ్యంలో బీసీ కమిషన్‌కు ఆటంకాలు కలిగించ వద్దని ప్రజలకు తెలిపారు. ఈ అంశంపై కొందరు భవిష్యత్‌లో కోర్టుకు కూడా వెళ్లే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే ఎక్కడ తప్పు జరగకుండా.. ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా జాగ్రత్త పడుతున్నామన్నారు. అయితే బీసీ కమిషన్ ఏ ఒక్క పార్టీకి చెందినది కాదని ఆయన కుండ బద్దలు కొట్టారు.ఎవరికీ తాము భయపడమన్నారు. న్యాయస్థానాల పట్ల తమకు గౌరవం ఉందని చెప్పారు. న్యాయస్థానాల ఆదేశాలను తాము తప్పక పాటిస్తామని తెలిపారు. ఈ కులగణనతో బీసీలే కాదు.. ఎవరి లెక్క ఎంతో తెలిసి పోతుందన్నారు. ఇక సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ ఇంకా బీసీ కమిషన్‌కు చేరలేదన్నారు. వివిధ కులాలను వేరే గ్రూపుల్లోకి మార్చాలని పలువురు కోరుతున్నారని.. ఈ అంశంపై త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని చెప్పారు. రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం నవంబర్ 6వ తేదీ నుంచి కులగణన చేపట్టనుంది. ఇది నవంబర్ 30వ తేదీతో ముగియనుంది. అయితే కులగణనపై పార్టీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం గాంధీ భవన్‌లో సమావేశమయ్యారు. నవంబర్ నెలాఖరుకు ఈ కులగణన పూర్తి చేసి.. స్థానిక సంస్థలకు వెళ్దామని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ పిలుపు నిచ్చిన విషయం తెలిసిందే. లాగే ఈ కులగణన అనేది ఎక్స్ రే మాత్రమే కాదని.. హెల్త్ చెకప్ లాంటిందని కూడా సీఎం రేవంత్ అభివర్ణించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణన చేపడతామని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## శాంతి భద్రతలను పరిరక్షణకు
# తోడ్పాటు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల నగరంలో జరిగిన సున్నిత, మతపరమైన సమస్యలపై పరస్పరంగా చర్చించడానికి సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ముగింపు కార్యక్రమంలో పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. హైదరాబాద్ సిటీ పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే పండుగలను శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని కోరారు. సమాజంలోని సంఘ వ్యతిరేక కార్యకలాపాలు నిర్మూలించ డానికి, ప్రజల్లో సామరస్య భావం, ఐక్యత నెలకొల్పే విధంగా కమ్యూనిటీ వర్క్‌షాప్‌లను నిర్వహిస్తామని కమిటీ ప్రతిజ్ఞ చేసింది. పీస్ వెల్ఫేర్ కమిటీ, పోలీసుల మధ్య సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని అన్నారు, ఏదైనా శాంతి భద్రతల సమస్య వచ్చినప్పుడు ఈ పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యుల ద్వారా సమస్యను సులువుగా పరిష్కరించవచ్చని తెలిపారు. వివిధ మత సమూహాల మధ్య అవగాహన, సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అలాగే శాంతిని నెలకొల్పటానికి నివారణ చర్యలో భాగంగా పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

సమాజంలో ఉద్రిక్తతలను పెంచే తప్పుడు సమాచారం, పుకార్లతో జరిగే ప్రభావాలపై అవగాహన పెంచే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మధ్య నగరంలో కొంతమంది వ్యక్తుల చెడు చేష్టలతో కలిగిన దుష్పరిణామాలపై, పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అందరు కలిసి ఏకగ్రీవంగా ఖండించారు. కార్యక్రమంలో అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ పీ. విశ్వ ప్రసాద్, ట్రాఫిక్, హైదరాబాద్ సిటీఎస్. చైతన్య కుమార్, డీసీపీ, స్పెషల్ బ్రాంచ్ హైదరాబాద్ సిటీ, కమిటీ వైస్ చైర్మన్ స్నేహ మెహ్రా, డీసీపీ సౌత్ జోన్, హైదరాబాద్ సిటీ, కమిటీ కోఆర్డినేటర్ హైదరాబాద్ సిటీ డీసీపీలు, కిషన్ శర్మ, సెంట్రల్ పీస్, వెల్ఫేర్ కమిటీ జనరల్ సెక్రటరీ, హఫీజ్ ముజాఫర్ హుస్సేన్, ఇతర ఆఫీస్ బేరర్లు, సుమారు 350 శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహం ధ్వంసం

- ముంబై వాసి సల్మాన్ సలీమ్ అరెస్ట్

**హైదరాబాద్,నవంబర్1(నమస్తే ఉదయం):** సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతడిని ముంబైకి చెందిన సల్మాన్ సలీమ్ ఠాగూర్ అలియాస్ సల్మాన్ (30)గా గుర్తించారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే దురుద్దేశంతో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న సదస్సుకు సల్మాన్ హాజరయ్యాడని, ఈ క్రమంలోనే ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. ఈ సదస్సుకు 151 మంది వచ్చారని, వారికి నిర్వాహకులు హోటల్లో వసతి కల్పించారని పోలీసుల విచారణలో తేలింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 14న తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోకి ప్రవేశించి గర్భగుడి తాళం పగులగొట్టాడు. అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. గుడిపైకి చేరుకొని పైన ఉన్న విగ్రహాన్ని పగులగొట్టడానికి యత్నించాడు. స్థానికుడు ఒకరు గమనించి ఆగంతకుడిని పట్టుకున్నాడు. ఈలోపు మరికొందరు స్థానికులు చేరుకొని ఆగ్రహావేశాలతో నిందితుడిపై దాడి చేశారు. స్థానిక మార్కెట్



పోలీసులకు నిందితుడిని అప్పగించారు. గాయాలపాలైన అతడిని పోలీసులు ఆస్పత్రికి తరలించి, చికిత్స చేయించారు. ఆ తర్వాత విచారణ చేయగా అతను ముంబైకి చెందినవాడని, పేరు సల్మాన్, బీఈ (కంప్యూటర్స్) గ్రాడ్యుయేట్ అని తేలింది.

# భవిష్యత్తులో పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

మారిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి మద్దతు ధర లేక రైతు బంధు లేక నష్టపోతున్న రైతన్నల తరఫున పోరాడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ ఢిల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు.

నాలుగు సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం పోవడం ఖాయమని అయితే కొత్త ప్రభుత్వానికి ఈ ప్రభుత్వం చేసిన నష్టం నుంచి తేరుకొని ముందుకు తీసుకుపోవడం అతిపెద్ద సవాలుగా మారుతుందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనం అయిందన్నారు.

అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం వెనక్కి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆదాయ వనరులు నుంచి మొదలుకొని వ్యవసాయ రంగం, అన్ని రంగాలు తిరోగమనంలో ఉన్నాయన్నారు. నిరుద్యోగిత పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి అనేక కంపెనీలు వదిలి వెళ్ళిపోతున్నాయన్నారు. ఈ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయో ఎవరికీ తెలియడం లేదన్నారు. కాంగ్రెస్ పాలన వలన జరుగుతున్న నష్టాన్ని పూడ్చుకోవడం అప్పుడప్పుడే సాధ్యం కాదు అన్నారు. ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష బాధ్యతలు నిర్వహించడం పైన ప్రధానంగా దృష్టి సారించామని తెలిపిన కేటీఆర్, ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుతో పాటు తీసుకున్న నిర్ణయాలలో పారదర్శకత పైన ప్రజల తరఫున కొట్లాడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల అప్పుడే బలమైన ప్రజా వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీని రాజ్యాంగబద్ధంగా మార్చే అవకాశం ఉన్నదా అని ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మరో నాలుగు సంవత్సరాలు వేచి ఉండాల్సిందే అన్నారు. అయితే ప్రజలు ఐదు సంవత్సరాల కోసం కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు కాబట్టి దాన్ని గౌరవిం చాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి అయిదు సంవత్సరాలు పూర్తి కాలం పదవిలో ఉంటారా లేదా ఓటుకు నోటు వలన బిజెపికి వెళ్తాడా అని ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. రాజకీయాల్లో ఏదైనా జరుగుతుందని ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ చరిత్ర చూస్తే ఎప్పుడూ ఎలాంటి పరిణామాలైనా జరగవచ్చు అన్నారు.

మేము అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో ఏనాడు ఇతరుల కుటుంబ సభ్యులను రాజకీయ అంశాల్లోకి లాగలేదన్నారు. దాదాపు రెండు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో కుటుంబ సభ్యులను అవహేళన చేసి మాట్లాడినప్పుడు, రాజకీయాలు వదిలేయాలన్నంత భావోద్వేగానికి గురైన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కేవలం రాజకీయాల కోసం ఇతరుల కుటుంబ సభ్యులను ఎందుకు లాగుతారో అర్థంకాదని, ఈ విషయం తనకు అత్యంత బాధ కలిగిస్తుందన్నారు.

నీచమైన రాజకీయాల కోసం తన కుటుంబాన్ని లాగుతున్న ముఖ్యమంత్రి పైన, ఆయన వందిమాగదుల పైన ప్రజల మద్దతుతో పోరాటం చేస్తాను. రేవంత్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ నీచమైన రాజకీయ సంస్కృతి. అత్యంత హీనమైన దశలో రాష్ట్రం ఉన్నది . అయితే ఈ నీచమైన దశకూడా త్వరలో ముగిసిపోతుందన్న నమ్మకం వ్యక్తం చేశారు.

చెరువుల సంరక్షణ పేరుతో ప్రభుత్వం పేపర్ మీద గొప్పలు చెబుతున్నప్పటికీ అసలైన ఎజెండా అవినీతి మాత్రమే. మూసి బ్యూటిఫికేషన్‌కి మేము వ్యతిరేకం కాదు. కానీ మూసి లూటిఫికేషన్ కి వ్యతిరేకం. మూసీ ప్రక్షాళన దేశంలోనే అతిపెద్ద అవినీతి స్కాం అవుతుందన్నారు.

హైడ్రా కేవలం కొందరిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని పని చేస్తుంది ఇప్పటిదాకా ఒక్క పెద్ద బిల్డర్‌ని కూడా హైడ్రా ముట్టు కోలేదు, కేవలం పేదలను మధ్యతరగతి ప్రజలను మాత్రమే నిర్ద యగా దోచుకున్నదన్నారు. మూసీ నది ప్రక్షాళన అనేది దేశంలోనే అతిపెద్ద అవినీతి స్కామ్‌గా నిలవబోతున్నది అన్నారు.

ఎన్నికల్లో ఓటమి తర్వాత సామాజిక మాధ్యమాల్లో పార్టీ మద్దతుదారులు ప్రపంచవ్యాప్తంగా బాగా యాక్టివ్ గా మారారన్నారు. ఈ అంశంలో పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు అనేక అంశాలను చర్చించాము. పార్టీ తరఫున ఏం ఆశించకుండానే అద్భు తంగా పనిచేస్తున్నారని, వారి మద్దతును పార్టీకీ సోషల్ మీడియా వారియర్లు అందిస్తున్నారన్నారు. ఇంత బలమైన సోషల్ మీడియా బృందాన్ని కలిగినందుకు సంతోషంగా ఉందని తెలిపారు.త్వరలోనే ఒక విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణకు వ్యతిరేకంగా, కాంగ్రెస్‌కు మద్దతుగా వ్యవహరిస్తున్న ప్రధాన స్రవంతి మీడియాకి ప్రత్యామ్నాయం సోషల్ మీడియా మాత్రమే అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఉన్నన్ని రోజులు తెలంగాణ పదం ఉన్నన్ని రోజులు కేసీఆర్ పేరు నిలిచే ఉంటుందన్నారు. కెసిఆర్ సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉన్నారని, ఆయన పార్టీని, తమ నాయకులందరికీ ఎప్పటికప్పుడు ఆయా అంశాల పైన మార్గదర్శనం చేస్తున్నారని తెలిపారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా కొత్తగా ఎన్నికైన ఈ ప్రభుత్వానికి ఇచ్చిన 420 హామీలు అమలు చేసేందుకు సరిపడా సమయం ఇచ్చారన్నారు. నూతన సంవత్సరం తర్వాత ఆయన నుంచి మరిన్ని కార్యక్రమాలను చూస్తామన్నారు. ప్రస్తుతం తమ విధులు మరిచి, చట్ట విరుద్ధంగా భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు నాయకులపైన రెచ్చిపోతున్న పోలీస్ అధికారులను గుర్తుపెట్టుకుంటామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిం చారు. రాష్ట్రంలో రాజకీయ వేధింపుల విషయంలో ప్రభుత్వ అధినేతలను ప్రసన్నం చేసుకునే పనుల్లో కొంతమంది పోలీసు అధికారులు బిజీగా ఉండడం వలన శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించి పోయాయని కేటీఆర్ అన్నారు.

రాష్ట్రానికి పూర్తిస్థాయి హోంమంత్రి అవసరం ఉందన్నారు. మేము 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించామని తెలిపారు. మతపరమైన హింస వాంఛనీయం కాదన్నారు. హైదరాబాద్ లాంటి మెట్రోపాలి టన్ నగరంలో నెల రోజులపాటు ఎలాంటి కారణం లేకుండా 144 సెక్షన్ విధించడం షాక్ కు గురి చేసింది అన్నారు. ఏదో అత్యంత కీలకమైన అంశం సరిగా లేకుంటేనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి కలిసి పని చేస్తున్నాయని కేటీఆర్ అన్నారు. అనేక అంశాలు రెండు పార్టీల నాయకులు కుమ్మక్కై పనిచేస్తున్న విషయం ప్రజలందరికీ అర్థమవుతుంది అని తెలిపారు. ఇచ్చిన హామీలను తప్పుతున్న కాంగ్రెస్ లాంటి పార్టీలపై చర్యలు తీసుకునేందుకు ప్రజలను పదేపదే మోసం చేయడానికి అరికట్టేందుకు బలమైన ఎన్నికల సంస్కరణలు అవసరమన్నారు మహారాష్ట్ర ఎన్నికల్లోను జాతీయ పార్టీలను ప్రజలు నమ్మవద్దని అక్కడి స్థానిక పార్టీలకు ఓటు వేయాలన్నారు తమిళనాడు విజయ్ దళపతి ప్రారంభించిన రాజకీయ పార్టీకి శుభాకాంక్షలు తెలిపారు.

రాజకీయపరమైన అంశాల పట్ల విభేదాలే తప్ప.. తెలుగుదేశం, వైఎస్సార్సీపీ అగ్ర నాయకులందరితో వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉన్నదన్నారు. ప్రజలే సాధారణ వ్యక్తులను నేతలుగా తయారు చేస్తారని తన నమ్మకం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలంగా తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబం, తన స్నేహితులు, కుటుంబ సభ్యుల వల్లనే తనకు నిత్యం స్ఫూర్తి లభిస్తుందన్నారు.

ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉండే అవకాశం వలన మాకు నిబద్ధత కలిగిన, బలమైన నూతన నాయకత్వాన్ని తయారు చేసుకునే అవకాశం ఇచ్చింది. నిజం కన్నా పర్సెప్షన్, పీపుల్ మేనేజ్మెంట్ చాలా ముఖ్యమని గత ఎన్నికల ఓటమి మాకు నేర్పిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధపు హామీలు ప్రజల్లో అవాస్తవికమైన ఆశల్ని రేకెత్తించాయని, రెండుసార్లు వరుసగా గెలవడంతో యాంటీ ఇన్ కంబెన్సీ కూడా తమ ఓటమి విషయంలో కొంత ప్రభావం చూపింది.

ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశం బీజేపీ చేస్తున్న మరొక జుమ్లా అయి ఉంటుందని, అయితే వారు తీసుకువచ్చే చట్టం ఎలాంటిదో చూడాల్సిన అవసరం ఉందన్నారు. తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం ఇది అసాధ్యం అని తెలిపారు. గ్రూప్ వన్ అభ్యర్థుల తన పూర్తి మద్దతు ఉంటుందన్న కెటిఆర్, పార్టీ తరఫున వారికి అండగా ఉంటామన్నారు. యువతకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి తీసుకువస్తాం అన్నారు.

# 40శాతం డైట్ కాస్మోటిక్ ఛార్జీల పెంపు

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయంలో మంత్రి సీతక్క మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు 40శాతం చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పెంచిన చార్జీలు అందుకుబోతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విద్యార్థులకు అసలైన దీపావళి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఇక హాస్టల్ విద్యార్థులు అర్ధాకలితో అవస్థలు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది, హాస్టల్ సిబ్బందిది అని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.డైట్ చార్జీలు ఏడేళ్లుగా, కాస్మోటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదని అన్నారు. ఏడు సంవత్సరాల క్రితం డైట్ చార్జీలు కొంచెం పెంచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని మంత్రి సీతక్క మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో విద్యా వ్యవస్థ నాశనమైందని మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క విమర్శలు చేశారు. విద్యా శాఖకు కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు. ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగాయని.. అందుకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ ఛార్జీలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో పిల్లలు అర్ధాకలితో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు కేసీఆర్ అధికారంలో ఉండి టాయిలెట్స్ కట్టలేదని..తాగునీరు, మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. ఈ సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి సీతక్క అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ది జరగనుందని వివరించారు.పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు.

# ‘ఒక్క అంగుళం భూమిని వదులుకోం..

(మొదటి పేజీ తరువాయి)

దళాలను ఆధునిక వనరులతో బలోపేతం చేసుకుంటున్నాం. ప్రపంచంలో అత్యాధునిక సైన్యాల జాబితాలో చేర్చుతున్నాం. ఈ ప్రయత్నాలకు ఆధారం రక్షణ రంగంలో స్వావలంబన” అని నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్‌లోని కచ్ఛ్‌లో ఉన్న సర్ క్రీక్ ప్రాంతంలోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, వైమానిక దళ సిబ్బందితో ఇవాళ (గురువారం) ఆయన దీపావళిని జరుపుకున్నారు. “నేడు అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడమే లక్ష్యంగా వేగంగా ముందుకు సాగుతున్న వేళ మీరందరూ (సైనికులు) ఈ కలల రక్షకులు” అని మోదీ అన్నారు. కాగా తూర్పు లడఖ్ దగ్గర చైనా–భారత్ బలగాల ఉపసంహరణ ప్రక్రియ దాదాపు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా సరిహద్దు పర్యాటకం జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని, దీని గురించి పెద్దగా చర్చించలేదని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటిలాగానే ఈ సంవత్సరం కూడా దీపావళి పండగను సైనికుల మధ్య జరుపుకున్నారు. ఇందుకోసం ఆయన ఈ రోజు (గురువారం) గుజరాత్‌లోని కచ్ఛ్‌లో సర్ క్రీక్‌లోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సిబ్బందిని కలిశారు. ఆర్మీ యూనిఫాం ధరించి సైనికులతో గడిపారు. అక్కడున్న సైనికులకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సైనికులకు స్వీట్లు పంచిపెట్టారు.

# త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ఔట్

(మొదటి పేజీ తరువాయి)

కొత్త ముఖ్యమంత్రి రాబోతున్నారని జోస్యం చెప్పారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల అంశం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారిందన్నారు. కాంగ్రెస్ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు కేసీఆర్‌కు టచ్‌లో ఉన్నారని మహేశ్వర్ రెడ్డి చెప్పుకొచ్చారు. జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నేతలు సైతం రేవంత్ వైఖరిపై తీవ్ర ఆగ్రహంలో ఉన్నారన్నారు. యేలేటి. కేరళలో ప్రియాంక గాంధీ నామినేషన్ వేసేటప్పుడు వెళ్లినా.. రేవంత్‌ను రాహుల్ గాంధీ కలవలేదన్నారు. ఢిల్లీలో మూడుసార్లు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో.. ఖాళీగా తిరిగి వచ్చారన్నారు. దీనికి సంబంధించి పక్కా ఆధారాలు తన వద్ద ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి చెప్పుకొచ్చారు. మూసీ అంశాన్ని ఒరిజినల్ కాంగ్రెస్ మంత్రులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని బీజేఎల్పీ నేత వ్యాఖ్యానించారు. ఇదే విషయాన్ని వారు తలు ఎప్పటికప్పుడు అధిష్టానానికి చెప్తున్నారని పేర్కొన్నారు. నేరుగా కొంత మంది, మెయిళ్ల ద్వారా కొంతమంది, ఇతర మార్గాల ద్వారా మరికొంత మంది చేరవేస్తున్నట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని మంత్రులు, అధిష్టానం నమ్ముతుందని.. ఇది సాధారణ ప్రజల్లోకి సైతం చేరిందన్నారు. సెలక్షన్, కలక్షన్, కరప్షన్ అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధానమని కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆధారాలతో సహా వెళ్లినట్లు తమకు పక్కా సమాచారం ఉందన్నారు. మూసీ, హైడ్రా మీద కాంగ్రెస్ అధిష్టానానికి అనేక అనుమానాలు ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి.. వైఎస్ఆర్ కంటే ప్రమాదకరం అనే భావనలో కాంగ్రెస్ హైకమాండ్ ఉందన్నారు. రేవంత్ రెడ్డి సెల్ఫ్ ఎజెండా మీద మాజీ కేంద్ర మంత్రి పల్లం రాజు పూర్తి నివేదికను సోనియా గాంధీకి అందజేశారని అన్నారు. లక్షా యాభై వేల కోట్లతో మూసీ ప్రాజెక్టు అంశాన్ని పార్టీ అధిష్టానం వద్ద రేవంత్ రెడ్డి దాచిపెట్టారన్నారు. అనేక సందర్భాల్లో సీఎం, డిప్యూటీ సీఎం పరస్పర విరుద్ధమైన ప్రకటనలు ఇచ్చారని బీజేఎల్పీ నేత గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మూసీకి లక్షా యాభై వేల కోట్లు అని చెప్తే.. భట్టి విక్రమార్క దాన్ని ఖండించారని గుర్తు చేశారు. మూసీ, హైడ్రాల అంశంలో భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిల వ్యాఖ్యలు ఒకలా ఉంటే.. సీఎం రేవంత్ మాత్రం మరోలా మాట్లాడుతున్నారని విమర్శించారు.

# టిజి ఆర్టీసీ మరో కీలక నిర్ణయం

## కార్గో సేవల విస్తరణపై దృష్టి

## పార్శిళ్లు నేరుగా ఇంటికి చేర్చనున్నట్లు ప్రకటన

**హైదరాబాద్,నవంబర్1(నమస్తే ఉదయం):** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ నిర్వహిస్తున్న కార్గో సేవల ద్వారా బుక్ చేసుకున్న పార్సిళ్లను నేరుగా హోమ్ డెలివరీ చేయాలని నిర్ణయంచింది. దీపావళి పండగ సందర్భంగా అక్టోబర్ 31వ తేదీ నుంచి ఈ సేవలను ప్రారంభించింది. ఈ సేవలు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయని తెలిపింది. అలాగే ఈ సేవల ద్వారా బుక్ చేసుకునే పార్సిళ్లకు కేజీల బట్టి రుసుం వసూల్ చేస్తామని వివరించింది. కేజీ నుంచి ఐదు కేజీల వరకు రూ. 50. అలాగే కేజీ బరువు దాటిన నాటి నుంచి ఐదు కేజీల వరకు రూ. 60. ఐదు కేజీల నుంచి 10 కేజీల వరకు రూ. 65. పది కేజీలపై నుంచి 20 కేజీల వరకు రూ. 70. 20 కేజీలపై నుంచి 30 కేజీల వరకు రూ. 75 వసుల్ చేస్తామని టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. కార్గో సేవలతో టీజీఎస్ఆర్టీసీకి మంచి లాభాలు వచ్చాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాగే ఈ కార్గో సేవల వలే... పార్సిళ్ల సేవలతో హోమ్ డెలివరీ చేస్తే.. సంస్థకు మరింత ఆదాయం వస్తుందని టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు భావిస్తున్నారు.



## టీటీడీ బోర్డు చైర్మన్‌గా నియమితులైన బి.ఆర్. నాయుడును సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, నవంబర్ 1(నమస్తే ఉదయం):** తిరుమల తిరుపతి దేవాలయం బోర్డు చెర్మెన్‌గా నియమితులైన టీవీ–5 చేర్మెన్ శ్రీ బి.ఆర్.నాయుడుని మార్యద పూర్వకంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



తన జన్మదినం సందర్భంగా హెూమం చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్ రావు

## ఎమ్మెల్యే రోహిత్ రావు జన్మదిన సందర్భంగా కొర్విపల్లి అమ్మవారి ఆలయంలో పూజలు

**మెదక్, నవంబర్ 1(నమస్తే ఉదయం):** మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ పుట్టినరోజు సందర్భంగా చిన్నశంకరం పేట మండలంలోని కొర్విపల్లి గ్రామంలోని అమ్మవారి దేవాలయంలో యజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞం పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రోహిత్ రావు జన్మదిన వేడుకలు

**మల్కాజిగిరి, నవంబర్ 1(నమస్తే ఉదయం):** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ జన్మదిన సందర్భంగా మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి సోషల్ సర్వీస్ కార్యకర్తలు కలిసి జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. మైనంపల్లి రోహిత్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ



ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌తో కేక్ కట్ చేయిస్తున్న నాయకులు

నాయకులు సతీష్ కుమార్ టి.వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ విచ్చేసి కేకును కట్ చేశారు. తన జన్మదిన వేడుకలకు ఏర్పాటుచేసిన నాయకులు జిఎన్‌వి సతీష్ కుమార్, టి వెంక టేష్ యాదవ్‌కి అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్‌పల్లి, నవంబర్ 1 (నమస్తే ఉదయం):** శేరిలింగంపల్లి నియోజక వర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ ని ఆయన నివాసంలో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని, ఆ లక్ష్మీదేవి కటాక్షం అందరిపై ఉండాలని అన్నారు. డివిజన్ ప్రజలకు, కాలనీవాసులకు,



ముఖ్య నాయకులకు, పత్రిక మిత్రులకు, ఉన్నతాధి కారులకు, కమిటీ సభ్యులకు, కాలనీవాసులకు, బంధుమిత్రులకు పరు పేరునా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



పటాకులతో చిన్నారులు,



కాకర వృత్తులతో మహిళ,



ఓ ఇంట్లో జరిగిన లక్ష్మి పూజ

## రాజేంద్రనగర్‌లో ఘనంగా దీపావళి వేడుకలు

### ఆనందోత్సావల మధ్య ప్రజలంతా దీపావళి

### చిన్నారుల సందడి

**రాజేంద్రనగర్, నవంబర్ 1(నమస్తే ఉదయం):** చెడుపై.. మంచి సాధించిన విజయానికి ప్రత్యేకంగా జరుపుకునే దీపావళి వేడుకలు రాజేంద్రనగర్ సర్కిల్ వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులతో దేవాలయాలన్నీ కిటకిట లాడాయి. గురు, శుక్రవారాలు మహిళలు ప్రత్యేకంగా లక్ష్మిదేవి పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో వాకిళ్లముందు అందమైన ముగ్గులు వేసి ప్రమిదలు వేలిగించి రకరాల రంగుళ క్రాకర్లు, టపాసులు కాల్చి సందడి చేశారు.

సాయంత్రం వ్యాపార, వర్తక, వాణిజ్య దుకాణాల్లో ధనలక్ష్మి పూజలు జరిపారు. రాజేంద్రనగర్‌లో బాణాసంచా విక్రయాలు భారీగా పెరిగాయి. దుర్గా నగర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన టపా సుల విక్రయ కేంద్రాలు కోనుగోలుదారులతో కిటకిటాలాడాయి. ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దంపతులు, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి దంపతులు వారి వారి గృహాల్లో దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దీపావళి అంటే వెలుగు అని, జీవితాల్లో వెలుగు నింపుకొని, పదిమందికి పంచాలని, దీపావళి అంటే దీపాలు వెలిగించే పండుగని, మన మనసుల్లో చీకటిని పాలద్రోలి, వెలుగులను నింపే పండగే దీపావళి అన్నారు. దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు.

### ఎమ్మెల్యేకు దీపావళి శుభాకాంక్షలు...

దీపావళి పండుగను పురస్కరించుకుని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి పడమటి శ్రీధర్ రెడ్డి, మాడూరి ప్రభాకర్ రెడ్డి, మోహన్ రావు, రాము, రమేష్, శ్రీకాంత్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలుసుకొని దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇందిరమ్మ అంటే ఒక వ్యక్తి కాదు.. ఒక చరిత్ర...

### భారతదేశాన్ని బలమైన దేశంగా మార్చడంలో ఇందిరా గాంధీ చేసిన కృషి సాటిలేనిది : టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం

**కూకట్‌పల్లి, నవంబర్ 1 (నమస్తే ఉదయం):** భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆధ్వర్యంలో మూసాపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా హాజరై ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అనేక సంస్కరణలు చేసి ప్రజాహిత నిర్ణయాలు తీసుకొని ఈ దేశ ప్రజలకు అమ్మగా ఇందిరా గాంధీ చిరస్మరణీయం అని అన్నారు. వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ లేదా సైనిక శక్తి ఏదైనా సరే, భారతదేశాన్ని బలమైన దేశంగా మార్చడంలో ఇందిరా గాంధీ చేసిన కృషి సాటిలేనిదని, బాల్యం నుండే ఇందిరమ్మ ధైర్యం, సమయస్ఫూర్తి చర్యలే ఆవిడను ఎన్నో సంవత్సరాలు ప్రధాని పదవిలో ఉంటూ ప్రజలకు సేవచేసేలా చేశాయని అన్నారు. స్త్రీ శక్తిని తక్కువగా అంచనా వేసే ఆరోజుల్లో ఒక మహిళా భారత ప్రధానమంత్రిగా పెద్ద దేశాన్ని తక్కువ అనుభవంతో ఎల పరిపాలిస్తుందోనని ప్రపంచం మొత్తం వీక్షిస్తుంటే, వారందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ ఇందిరమ్మ కొద్ది కాలంలోనే తన సమర్ధతను ప్రపంచానికి చాటుకున్నారని, ఇందిరా గాంధీ హయాంలో బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు లాంటి సంస్కరణలు తీసుకువచ్చి పేద ప్రజలకి అండగా నిలిచిందని అన్నారు. భారత దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా గరీబీ హటావో అనే నినాదం ద్వారా ప్రజలకు చేరవేశారని, దేశ ఐక్యత కోసం జాతీయ భావం, అభివృద్ధి పేదల పట్ల పూర్తి శ్రద్ధ అన్ని రకాల అంశాలను ప్రాధాన్యత ఇచ్చిన ఇందిరా గాంధీ స్ఫూర్తి ప్రపంచ స్థాయిలో నిలిచిన నాయకురాలు అని కొనియాడారు. ఇప్పటికి ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుందని, ఇందిరమ్మ లాంటి నాయకురాలు ఆమె ఇచ్చిన స్ఫూర్తి ఈ దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, కూకట్ పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, ఓబిసి చైర్మన్ తూము సంతోష్, తూము వినయ్, కర్కే పెంటయ్య, డివిజన్ల అధ్యక్షులు మొయినుద్దీన్, తమ్మినేని ప్రవీణ్, నరసింహ యాదవ్, కే ఏ ఎం సి చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ జమీర్, ఎల్లేష్ యాదవ్, నరసింహ యాదవ్, మల్లేష్ యాదవ్, చున్ను పాషా, తూము కొండల్, అక్బర్, ఎం డి నజీర్, జోజోమ్మా, భారతమ్మ, కర్రేమ్మ, వేంకట స్వామి, కనకయ్య పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇందిరమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## వెనకబడిన ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందించడం కోసం కృషి చేస్తాం

### - రాష్ట్ర విద్యా సంఘం ఛైర్‌పర్సన్ ఆకునూరి మురళి

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 1(నమస్తే ఉదయం):** వెనకబడిన ప్రాంతాలకు నాణ్యమైన విద్య అందించడం కోసం తమ వంతు కృషి చేస్తానని తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్‌పర్సన్ ఆకునూరి మురళి అన్నారు.

శుక్రవారం గద్వాల జిల్లాలోని కే.టి దొడ్డి మండలం మల్లాపూర్ గ్రామంలో ప్రజలతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్‌పర్సన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ... గట్టు, కే.టి. దొడ్డి మండ లాల్లో అక్షరాస్యతను పెంచడంలో తమ వంతు కృషి చేస్తున్నా నారు. గ్రామస్థుల విద్యా పరిస్థితులు, విద్యార్థుల అభ్యసన స్థితి, విద్యకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులు తమ పిల్లలు ఇబ్బంది పడుతున్న ప్రధాన సమ స్యలుగా రవాణా సౌకర్యం లేకపోవడం, ఉపాధ్యాయుల కొరత, ప్రాథమిక స్థాయి విద్యలో నాణ్యత లోపం వంటి అంశాలను వివరించారు. వెనకబడిన ప్రాంతాలలో విద్యా నాణ్యత లోపంతో పిల్లలు ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు.





వెనకబడిన ప్రాంతాలకు నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు., అందులో భాగంగా సమస్యలను గుర్తించి పరిష్కారాలు చేయడమే తమ ఉద్దేశమని అన్నారు. ఈ ప్రాంతానికి నర్సరీ నుండి 12వ తరగతి వరకు సమగ్ర పాఠశాలలు ఏర్పాటు చేసే ప్రణాళికలో భాగంగా మీ అభిప్రాయాలను తెలుసుకోవడానికి మేము ఇక్కడకు వచ్చామనీ అన్నారు. మీ గ్రామానికి, మీ ప్రాంతానికి అవసరమైన సౌకర్యాల కోసం మీ సూచనలను ప్రభుత్వం వద్ద ప్రతిపాదిస్తామన్నారు.

అంతకు ముందు మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలను సందర్శించి, అక్కడి పరిస్థితులు, విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సమీకరణ, భౌతిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.బి ఫౌండేషన్ వెంకట్ రెడ్డి, ప్రొఫెసర్ విశేశ్వర్ రావు, ఎం.ఈ.ఓ వెంకటేశ్వర రావు,గట్టు ఎం.ఈ. ఓ నల్ల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## వీరాంజనేయ పోదుపు సంఘంలో ఘనంగా దీపావళి లక్ష్మిపూజలు

**రాజేంద్రనగర్, నవంబర్ 1(నమస్తే ఉదయం):** ప్రతి కుంటుంబంలో పోదుపు ఎంతో అవసరం అని వీరాంజనేయ పోదుపు సంఘం అధ్యక్షుడు గద్దె యాదగిరి అన్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మార్కండేయనగర్ శ్రీవీరాంజనేయ దేవాలయంలోని పోదుపు సంఘంలో ఆలయ అధ్యక్షుడు గద్దె క్రిష్ణ ఆధ్వర్యంలో మహేష్ పంతులు సమాక్షంలో దీపావళి లక్ష్మి పూజ నిర్వహించారు. అనంతరం పొదుపు సంఘం నిర్వాహకులు మాట్లాడుతూ..ఆలయం అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పోదుపు సంఘంలో ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా పోదుపులు చేసుకొని వారి వ్యక్తి గత జీవతంలో ఫైనాన్సర్లపై ఆధారపడకుండా పోదుపు సంఘాలలో పోదుపు చేసుకొని తక్కువ వడ్డీతో రుణాలు తీసుకొని ఆనందంగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గద్దె క్రిష్ణ,పోదుపు సంఘం అధ్యక్షుడు గద్దె యాదగిరి,ఉపాధ్యక్షుడు వర్గాల చందు, ప్రధాన కార్యదర్శి బాస క్రిష్ణ.కోషాదికారి దనుంజయ్ ,సంఘం సభ్యులు ఆరుణ్, విజయ్, భానుచందర్,జగదీష్ ,సూరి,మల్లేష్, రావుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి ఇందిరా గాంధీ...

**ప్రధాని పదవిని తృణ ప్రాయంగా వదిలిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు...**

**గరీబి హటావో, బ్యాంకుల జాతీయ కరణ ఇందిర సొంతం....**

**ఇందిరమ్మ ఇళ్లు నిరుపేదలకు ఆనవాళ్లు**

**యువత ఇందిరా గాంధీ స్ఫూర్తిగా తీసుకోవాలి**

**కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



ఇందిరాగాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న నాయకులు

**కూకట్‌పల్లి, నవంబర్ 1 (నమస్తే ఉదయం):** దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన ఘనత దివంగత భారత ప్రధాని ఇందిరా గాంధీది అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. గురువారం ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ... నేటితరం యువత ఇందిరా గాంధీని స్ఫూర్తిగా తీసుకోవాలని, త్యాగానికి ప్రతీక గాంధీ కుటుంబానిదేనిని, ప్రధాని పదవి రెండుసార్లు అవకాశం వస్తే తృణప్రాయంగా వదిలేసిన ఘనత సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ది అని అన్నారు.

ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా దేశంలో గరీబి హటావో, బ్యాంకుల జాతీయ కరణ, హరిజన, గిరిజన బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలో పేదరిక నిర్మూలన చేసిన ఘనత ఇందిరా గాంధీదే అన్నారు. దేశంలో రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎన్నో పద్యాలు పేదలకు ఇళ్ళు కేటాయించిన ఘనత ఇందిరమ్మకే దక్కుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు అంటేనే పేదవాళ్లకు ఆనవాళ్లు అన్నారు. ఇందిరా గాంధీ ఐ యామ్ లో దేశంలో ఎన్నో ప్రాజెక్టులు, పరిశ్రమలు స్థాపించారని గుర్తు చేశారు. నేటితరం యువత దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సైతం ఇందిరమ్మ పేరుతో కమిటీలు ఏర్పాటు చేసి పేద ప్రజల సంక్షేమ అభివృద్ధికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఇందిరమ్మ పథకం ద్వారా పేదరికంలో ఉన్న ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నాయకులు గంధం కరుణాకర్ నాయుడు, కూకట్ పల్లి సీనియర్ నాయకులు సంజీవరావు, మేకల మైకల్, ఫణింద్ర కుమార్, రేష్మా, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, లక్ష్మీనారాయణ, శేషగిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, బాబురావు, రంగ స్వామి, వెంకటేశ్వరరావు, సూరి బాబు, అక్బర్, చోటు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సభ్యులు సంఘ సేవలను వినియోగించుకోవాలి

**సత్యసాయి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ అధ్యక్షుడు సూర్యనారాయణ**



దీపావళి పూజలు నిర్వహిస్తున్న సంఘం కార్యవర్గం ప్రతినిధులు

**రాజేంద్రనగర్, నవంబర్ 1(నమస్తే ఉదయం):** పొదుపు సభ్యులు సంఘ సేవలను సద్వినియోగం చేసుకునేలా పాలకవర్గం కృషి చేయాలని మార్కండేయనగర్ లోని సత్యసాయి పరస్పర సహాయక సహకారం పొదుపు సంఘం లిమిటెడ్ అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ అన్నారు. ప్రతి సభ్యుడు, సభ్యురాలు తమ కుటుంబ వసరాలకు సంఘం నుంచి పొందే అప్పుతో పాటు ప్రతి నెల చేసే పొదుపు విషయంలో నిక్కచ్చిగా సంఘ నియమాలు పాటిస్తే బయట అప్పులు చేసి నష్టపోవాల్సిన పరిస్థితులు రావని ఆయన తెలిపారు.


సంఘం 25వ వసంతంలోకి అడుగుపెట్టిన సత్యసాయి పరస్పర సహాయక సహకారం పొదుపు సంఘం కార్యాలయంలో దీపావళి పర్వ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పాలకవర్గ సభ్యులతో కలసి ఆయన ధనలక్ష్మీ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించి, పాలకవర్గ సభ్యులతో కలసి తారాజువ్వలు వెలిగించి దీపావళి వెలుగుల సంబురాలు చేపట్టారు.

ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు సంఘాబివృద్ధికి అందిస్తున్న తోడ్పాటు మరింత పెంచాలని ఆయన కోరారు. ప్రతి పొదువు సభ్యుడు, సభ్యురాలు గతంలో మాదిరి ప్రైవేట్ బ్యాంకుల, ఫైనాన్స్ ల పై ఆధారపడే దోరణి పూర్తిగా అరికట్టి సామూహికంగా సంఘం ద్వారా కావలసిన రుణాలు ఇవ్వడం జరుగుతుందని, ప్రణాళికబద్ధంగా ముందుకు వెళు తున్నామన్నారు. పాలకవర్గ సభ్యులకు మిఠాబాక్స్‌తో పాటు అమ్మవారి ఆశీర్వాదంగా వెండి బిళ్లలను సంఘ ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్‌తో కలసి ఆయన అందజేశారు.

ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు గద్దె క్రిష్ణ, ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి వాసు, ఉపాధ్యక్షుడు మునగపాటి విష్ణు, సహాకార్యదర్శి కర్నాటి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు విడెం రమేష్, శిరందాను నరేందర్, గంజి ధనంజయ్, బాత్కు విజయ్ కుమార్, బూసం భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 1(నమస్తే ఉదయం):** విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసె దగ్ధమైంది. దీంతో ఇంట్లో ఉన్న సామాగ్రి, డబ్బు, బంగారు, వెండినగలు, బియ్యం, క్వింటాళ్ల సీడ్ పత్తి పూర్తిగా కాలిపోయాయి. దాదాపు రూ.10లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు



బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

బాధితుడు ముంత ఉరుకుందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన గురువారం రాత్రి కేటిదొడ్డి మండల కేంద్రంలో రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు, ఉరుకుందు తెలిపిన వివరాలు మేరకు.. ముంత ఉరుకుందు పూరి గుడిసె లో నివసిస్తు వ్యవసాయం చేస్తుండేవాడు. గురువారం రాత్రి 10 గంటల ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల గుడిసెకు నిప్పంటుకుంది. మంటలకు వంట గ్యాస్ సిల్లిండర్ పేలడంతో మంటలు ఒక్కసారిగా గుడిసెకంతా వ్యాపించి ఎగిసి పడ్డాయి. గుడిసెలోకి వెళ్లి సామాగ్రిని తెచ్చుకునే అవకాశం లేకుండా పోయిందని ఆయన కన్నీరు మున్నీరయ్యాడు.

సుమారు 4క్వింటాళ్ల సీడ్ పత్తి, రూ.1లక్ష నగదు, మూడు తులాల బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు, వంట సామాగ్రి, నిత్యావసర సరుకులు, దుస్తులు, మంటలో కాలిపోయాయి. అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండల రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామ నిర్వహించారు.

**బాధిత కుటుంబానికి పలువురు పరామర్శ**

షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైంది. విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ నల్లహన్మంతు, కాంగ్రేస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు ఆరా తీసారు. బాధిత కుటుంబాని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు బాదితకుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు ఆద్వర్యంలో పోలీసులు బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు.





ఉత్సవమూర్తులకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, స్వామివారికి పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

# భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**శ్రీ వెంకటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 1(నమస్తే ఉదయం):** కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన శ్రీపాగుంట లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు.

అంతకుముందు శ్రీపాగుంట లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దర్శించుకుని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండితుల వేదమంత్రాలు నడుమ ఎమ్మెల్యే స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ నల్ల హన్మంతు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా పతినిధులు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఇంటింటికి సర్వేలో ప్రజల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

**కొత్తకోట, నవంబర్ 1(నమస్తే ఉదయం):** నవంబర్ 6 నుంచి చేపట్టబోయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ఎన్యుమరేషన్ బ్లాక్ ల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కొత్తకోట మండల పరిధిలోని వడ్డేవాట గ్రామం, కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోనీ 14 వ,వార్డ్ లో పర్యటించి ఎన్యుమరేషన్ బ్లాక్ ల గుర్తింపు ప్రక్రియనుఈ సందర్భంగా పరిశీలన చేశారు. అనంతరం వడ్డేవాట గ్రామంలో ఎన్యుమేరేషన్ బ్లాక్స్ గుర్తించిన విధానాన్ని గ్రామ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. హౌస్ లిస్టింగ్ ఫారం ఏవిధంగా నింపుతున్నారని అడిగి తెలుసుకున్నారు. కొత్తకోట శివారులోని అచల గురు యోగ ఆశ్రమంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన కామన్ హాల్ ను కలెక్టర్ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, కొత్తకోట ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంపిడివో చెన్నమ్మ, మునిసిపల్ కమిషనర్, క్షేత్ర స్థాయి సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# జ్యోతినగర్ దోబీ ఘాట్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా..

**- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



తహసిల్దార్‌తో సమావేశమైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, నవంబర్ 1(నమస్తేఉదయం):** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని జ్యోతినగర్ 856 సర్వే నంబర్ లో గల దోబిఘాట్ సమస్య పై స్థానిక ఎమ్మార్వో సీతారాం ని రజకులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమావేశమై చర్చించారు. రజకులు 1985 నుండి2021వ సంవత్సరం వరకు తమ కులవృత్తిని జ్యోతి నగర్ ధోబిఘాట్ లో కొనసాగించారు. అయితే శిధిలావస్థకు చేరిన దోబిఘాట్ ను అన్ని సౌకర్యాలతో పునర్నిమించిస్తామని బల్దియా అధికారులు దోభిఘాట్ ను కూల్చివేశారు,చుట్టూ ప్రహరీ గోడ నిర్మించిన తర్వాత స్థానిక కాలనీ వాసులు ఒకరిద్దరు అడ్డంకులు సృష్టించడంతో ధోభిఘాట్ పనులు నిలిచిపోయినాయి. అప్పటి నుండి రజకులకు కుల వృత్తి చేసుకోవడం ఇబ్బందికరంగా మారిందని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అధికారులకు వివరించారు. అధికారులు మాత్రం నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారని గతంలో రజకులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని ఈ విషయం పై కలవగా, ఎమ్మెల్యే అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడం జరిగింది. అధికారుల నిర్లక్ష్య వైఖరితో ఏకంగా రజకులందరిని వెంట తీసుకొని స్థానిక ఎమ్మార్వో ను తన కార్యాలయంలో కలిశారు. ఈ సమస్యను వారం రోజుల లోపు ఒక్క కొలిక్కి తీసుకురాకపోతే తహసిల్దార్ కార్యాలయం ఎదుట తానే స్వయంగా ధర్నాకు కూర్చుంటానని హెచ్చరించారు. దశాబ్దాలుగా అక్కడే కులవృత్తిని సాగిస్తున్న రజకులకు అన్యాయం చేయాలని కొంతమంది స్వార్థపరులు చూస్తున్నారని, అధికారులు రాజకీయాలకు తలొగ్గితే సహించేది లేదని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తాసిల్దార్ కు సూచించారు. అందుకు తహసిల్దార్ సీతారాం సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**శంషాబాద్, నవంబర్ 1(నమస్తే ఉదయం):** శంషాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని మధురానగర్, ఎమ్మార్వో ఆఫీస్ విద్యుత్ ఫీడర్ ప్రజల శనివారం ఉదయం 11 గంటల నుండి 12:30 వరకు వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శంషాబాద్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు. ఈ విద్యుత్ ఫీడర్ల పరిధిలలో గల ప్రాంతాలైన తాసిల్దార్ కార్యాలయం, మార్కెట్ ప్రాంతం, మహావీర్ బిల్డర్స్, మధురానగర్, రిజిస్ట్రేషన్ ఆఫీస్, శ్రీనివాస కాలనీ, ఆదర్శనగర్, ఆర్ బి నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్తు వినియోగ దారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా బొంగునూరి మహేందర్ రెడ్డి నీయామకం..

**- శుభాకాంక్షలు తెలిపిన మమ్మారెడ్డి ప్రేమ కుమార్...**

**కూకట్‌పల్లి, నవంబర్ 1 (నమస్తే ఉదయం):** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమితులైన జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్ రెడ్డి ని, జనసేన పార్టీ వ్యవస్థాపక సభ్యురాలు అనుగోలు రంగశ్రీ నివాసంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ వారిని కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమములో కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు పాల్గొని ఇరువురికి శుభాకాంక్షలు



# ఘనంగా బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ దేవాలయం వార్షికోత్సవం

**రాజేంద్రనగర్, నవంబర్ 1 (నమస్తే ఉదయం):** అన్ని దానాల్లో కంటే అన్న దానం ఎంతో గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ దేవాలయం వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కార్పొరేటర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. అలాగే ప్రతి అమావాస్య రోజు నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి అమావాస్య రోజు ఇంత పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. అమావాస్య రోజు అన్నదానంచేయడం ఎంతో పవిత్రమైందన్నారు. అమావాస్య అన్నదాన కార్యక్రమాల్లో తన వంతు సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెంకటేష్, దేవాలయ కమిటీ సభ్యులు ఉప్పల్ శీను, వెంకటేష్ రమేష్ రెడ్డి, సంతోష్ గౌడ్, వెంకటరమణ గుప్తా, గోపాల్ నాయక్, శంకరయ్య, కురుమయ్య, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మ దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733